జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 27-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 351 పేజీలు: 4 వెల : రూ.7



## సాఫ్ట్‌వేర్ నుంచి.. ప్రజా సేవకు!

* శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రేరణాత్మక ప్రయాణం

**శ్రీకాకుళం, మే 26 (వార్త):** ఐఐటీ గౌహతీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్, అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీలో నాలుగేళ్ల అనుభవం... ఈ స్థాయికి వచ్చిన తర్వాత కూడా ప్రజాసేవ పట్ల ఆసక్తి తగ్గలేదు. జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేయాలన్న తపనతో స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐఏఎస్ సాధన కోసం రంగంలోకి దిగారు. నాలుగు సంవత్సరాల పాటు పట్టుదలతో కష్టపడి, నాల్గవ ప్రయత్నంలో 487వ ర్యాంకుతో ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. ఈ రోజు ఆయన శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా సేవలందిస్తున్నారు.

### విజయవాడ నుంచి ఉత్తరాంధ్రకు..

ఏప్రిల్ 2022లో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన స్వప్నిల్ దినకర్, నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వీఎంసీకి అనేక అవార్డులు తీసుకొచ్చారు. నగరాన్ని 'క్లీన్ అండ్ గ్రీన్'గా తీర్చిదిద్దడంలో పెద్ద పాత్ర పోషించారు. స్వరాజ్ మైదానంలో డాక్టర్ అంబేద్కర్ స్మృతివనం, కృష్ణానదీ తీరం వెంబడి రివర్ ఫ్రంట్ పార్కు, జాతీయ రహదారి వెంబడి శిథిలంగా ఉన్న పార్కులను పునః అభివృద్ధి చేశారు. ఆయన హయాంలోనే నగరానికి జాతీయ స్థాయిలో పరిశుభ్రత విభాగంలో ఫైవ్ స్టార్ రేటింగ్ లభించింది.

### శ్రీకాకుళంలో అభివృద్ధి పథం

2023 జూలై 4న శ్రీకాకుళం కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన, కేవలం 11 నెలల్లోనే జిల్లాలో గణనీయమైన అభివృద్ధి సాధించారు. పల్లె పండుగ పనుల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కలెక్టర్‌గా గుర్తింపు పొందారు. బారువలో బీచ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ప్రతినెలా 1వ తేదీన పండు టాకులకు పెన్షన్ పంపిణీలో పలుమార్లు రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచారు. ప్రతి మంగళవారం సమీక్షలు నిర్వహిస్తూ జిల్లా అధికారులకు స్పష్టమైన దిశా నిర్దేశం చేస్తున్నారు. రోజూ ఏదో ఒక శాఖపై టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తూ, పనుల్లో వేగం తెస్తున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, వారి మధ్య నేరుగా మమేకమవుతున్నారు.

### రాజకీయ నాయకులకు ఇష్టమైన కలెక్టర్

కొత్త, పాత తరాల నాయకులందరికీ సమాన దూరంలో ఉంటూ, పాలనలో పారదర్శకత కొనసాగిస్తున్నారు. గ్రీవెన్స్ నిర్వహణలో తనదైన శైలి చూపారు. రథసప్తమి రాష్ట్రోత్సవాలను ఘనంగా నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు.

### యువతకు సందేశం.. ఆదర్శ మార్గదర్శి

తన అనుభవాల ఆధారంగా యువతకు స్పష్టమైన సందేశం ఇస్తున్నారు: "ఆత్మవిశ్వాసంతోపాటు ఓర్పు, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా చేరుకోవచ్చు. కానీ షార్ట్‌కట్‌లు తీసుకోవద్దు." ఐఏఎస్ సాధనలో ఎదురైన అనుభవాలను విధుల్లో ప్రతిఫలిస్తూ, ఓ ఆదర్శ అధికారిగా ఎదుగుతున్నారు.



### వినమ్రత, కృతజ్ఞత

"కేవలం కృషితో కాదు... కొన్నిసార్లు అదృష్టం, నక్షత్రాల అనుకూలత కూడా అవసరం" అనే ఆయన మాటల్లో విజయం పట్ల గర్వం కాదు... కృతజ్ఞత ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. విజయవాడలో నగరాన్ని మెరుగుపరచిన విధానాన్ని ఇప్పుడు శ్రీకాకుళంలో కొనసాగిస్తున్నారు. ఒక కలెక్టర్‌గానే కాదు... ఒక మానవతావాది, మార్గదర్శి, ప్రజల మిత్రుడిగా స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేరు రోజు రోజుకు పెరుగుతోంది.

## పండగ పూట.. విషాదం



* ముగ్గురిని కాటేసిన మృత్యుతీగ * మృతుల్లో ఇద్దరు చిన్నారులు * మరో ఇద్దరికి తీవ్ర గాయాలు * అమ్మవారి పండగ వేళ సామంతపుట్టుగలో విషాదం * కన్నీరుమున్నీరవుతున్న కుటుంబీకులు

**కంచిలి/ఇచ్ఛాపురం,మే 26 (వార్త):** గ్రామదేవత పండగ కోసం ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ తీగలు ముగ్గురిని బలితీయగా, మరో ఇద్దరిని తీవ్ర గాయాలపాల్జేసిన ఘటన కంచిలి మండలంలో సోమవారం చోటుచేసుకుంది.

డప్పుల మోతలు, వివిధ వేషధారణలు, అమ్మవారికి మొక్కుల చెల్లింపులతో కళకళలాడుతున్న గ్రామం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. ఇంటిల్లిపాది కుటుంబీకులు, బంధువులతో కిటకిటలాడిన గ్రామం.. ఒక్కసారిగా మూగబోయింది. కరెంట్ తీగల రూపంలో మూడు ప్రాణాలు బలితీసుకుంది.. కన్నోళ్లకు కడుపుకోత మిగిల్చింది. వివరాల్లోకి వెళితే.. కంచిలి మండలం తలతంపర పంచాయతీ పరిధి సామంతపుట్టుగలో గత నాలుగు రోజులుగా గ్రామదేవత ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలు సందర్భంగా గ్రామంలో భారీగా విద్యుద్దీపాలంకరణ ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం విద్యుద్దీపాల కోసం ఏర్పాటు చేసిన కరెంటు వైరు తెగిపడింది. గ్రామానికి చెందిన బాడపల్లి నందిని (12), నౌలియా కృష్ణ(3) ఆడుకుంటూ ఆరుబయట నేలపై పడిఉన్న విద్యుత్తు తీగపై అడుగువేశారు. దీంతో వారు విద్యుత్ షాక్‌నకు గురయ్యారు. దీన్ని గమనించిన కృష్ణ మేనమామ చిల్ల ఈశ్వర్ (28) వారిని రక్షించబోయి షాక్‌కు గురయ్యాడు. దీంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనలో తరుణ్, మనోజ్‌లు కూడా తీవ్రంగా గాయపడ్డారు. వీరి పరిస్థితి విషమంగా ఉంది.


ఘటనా స్థలాన్ని పలాస ఆర్డీవో వెంకటేశ్, కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకట అప్పారావు, ఈపీడీసీఎల్ ఎస్‌ఈ ఎన్.కృష్ణమూర్తి, డీఈఈ విఘ్నేశ్వరరావు, గ్రామంలో పర్యటించారు. సోంపేట సీఐ మంగరాజు ఆధ్వర్యంలో కంచిలి ఎస్సై పారినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యుత్ షాక్‌తో ముగ్గురు మృతి చెందడంతో ఆయా కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రక్షణ కల్పించండంటూ ఎస్పీకి వినతిపత్రం

**సంతబొమ్మాళి, మే 26(వార్త):** కాపుగోదాయవలస గ్రామానికి చెందిన సైనా ఆదినారాయణ తనకు రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి కి సోమవారం గ్రీవెన్స్ లో వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలో సర్వేనెంబర్ 207-7 లో 22 సెంట్లు భూమి వారసత్వంగా సంక్రమించిందన్నారు. అయితే ఆ ఆస్తిని గ్రామానికి చెందిన బన్నాడ.వీరస్వామి, సింహాచలం, వరహాలు, అంగ శంకర్ రావు, అంగ రాజారావు ఆక్రమించుకున్నారని అన్నారు. కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో తన భూమిని తన ఆధీనంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నించగా ఆక్రమించుకున్న వ్యక్తులు దౌర్జన్యంగా తనపై దాడి చేసి, భూమి మీదకు వస్తే చంపేస్తా అంటూ బెదిరిస్తున్నారని ఆదినారాయణ వాపోయారు. రక్షణ కల్పించి నా భూమిని నాకు ఇప్పించాలని కోరారు.



# అర్జీలు సత్వరం పరిష్కరించాలి

**- అధికారులకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆదేశం**

**-186 అర్జీల స్వీకరణ**



**శ్రీకాకుళం, మే 26(వార్త):** అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అర్జీలు స్వీకరించారు. 186 అర్జీలు స్వీకరించగా అందులో రెవెన్యూ, పంచాయతీ రాజ్, డ్వామా, సర్వే అండ్ లాండ్ రికార్డులు, మహిళా శిశు సంక్షేమం, విభిన్న ప్రతిభా వంతులు, సర్వ శిక్షా అభియాన్, మున్సిపల్ కార్పొరేషన్, ఎక్సైజ్, ఎపిఈపీడిసియల్, తదితర శాఖల పై 186 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు శాఖల వారీగా ఒక్కో శాఖలో పెండింగులో ఉన్న అర్జీలపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమీక్షించారు. పెండింగులో ఉన్న అర్జీలు ఎందుకు పెండింగులో ఉన్నదీ ఆయన అడిగి తెలుసుకున్నారు. సత్వర పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అమరుల మృతదేహాలను కుటుంబసభ్యులకి అప్పగించాలి




**పలాస, మే 26(వార్త):** అమరుల మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకి అప్పజెప్పాలనిజా సంఘాలు వామ పక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. సోమవారం నల్ల బ్యాడ్జీలతో శ్రీకాకుళం జిల్లా బొడ్డపాడు లో నిం సన చేపట్టాయి. ఈనెల 20న చత్తీస్గడ్ రాష్ట్ర నారా యణపూర్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరో 27 మందిని కేంద్ర సైనిక బలగాలు హత్య చేశాయని, అ మృతదేహాలను కుటుంబ సభ్యులకి అందజేయాలని హైకోర్టు తీర్పు చెప్పిన ఇంతవరకు ఆంధ్ర తెలంగాణ ప్రభుత్వాలు ఆ మృతదేహాలని కుటుంబ సభ్యులకు అప్పజెప్పలేదు ఆందోళన వ్యక్తం చేశారు.చతిస్గడ్ రాష్ట్ర ప్రభుత్వము తమ మృతదేహాలని ఆయా కుటుంబ సభ్యులకు అప్పజెప్పింది మన రెండు రాష్ట్రాలకు సంబంధించిన మూడు మృతదేహాలను వెంటనే కుటుంబ సభ్యులకు అప్పచెప్పాలని ప్రజా సంఘాలు వామ పక్ష పార్టీలు, అమరుల మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకి అప్పజెప్పాలని, కగార్ ఆపరేషన్ నిలుపుదల చేసి శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాలు వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో అమరా వీరుల బంధుమిత్రుల సంఘ అధ్యక్షులు జోగి కోదండరావ్, అమరుల బంధుమిత్రుల సంఘం తామాడ త్రిలోచనా, ఏబీఎన్ పత్తిరి డామేషు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు శాలిన వీరాస్వామి,పిడిఎం మద్దిల రామారావు, లిబరేషన్ నాయకులు కుత్తుమ దుష్యంతు, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి పుచ్చ దుర్యోధన, మద్దిల ధర్మారావు, పి.కె.ఎస్ పోతనపల్లి కుసుమ,పలు ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మించకుంటే దిగ్బంధిస్తాం




**పలాస, మే 26 (వార్త):** బెండి గేటు నుంచి వజ్రపుకొత్తూరు ప్రధాన రహదారి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించక పోతే రోడ్డు దిగ్బంధనం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కే మోహనరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం బెండిలో ప్రజాసంఘాలు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో పోరుయాత్ర చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం సి ఆర్ ఐ ఎఫ్ (సెంట్రల్ రోడ్డు ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఫండ్) నిధుల నుండి మూడు సంవత్సరాలక్రితం రూ,, 30 కోట్లు కేటాయించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం ఉన్న రోడ్డును తవ్వేయడం వలన గత మూడు సంవత్సరాల కాలంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కింజిరాపు రామ్మోహన్ నాయుడు గారు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయినా ఎందుకు తీసుకు రావడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఎందుకు నిధులు విడుదల చేయడం లేదని వారు ప్రశ్నించారు. బెండి రోడ్డు తవ్వడం వలన నీరు నిల్వ అయి రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని వారన్నారు, అదేవిధంగా గ్రామస్తులు దుమ్ము, ధూళి, బురదతో వ్యాధులు బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెండి రోడ్డు విషయం ప్రభుత్వానికి పట్టదా అని వారు ప్రశ్నించారు, బెండి గ్రామంలో జరిగిన పోరు యాత్రలో సిఐటియు నాయకులు ఎన్ .గణపతి రైతు సంఘం నాయకులు కోనారి. హేమ సూధన రావు, కె .బాలాజీ , తమ్మి నాన .భాస్కరరావు కార్మిక సంఘం నాయకులు కే. వెంకటరావు , బి. ధర్మారావు, బి శంకర్ ,డి వై ఎఫ్ ఐ సంఘం నాయకులు కె మహేష్, ఎం. రమేష్, డి హరికృష్ణ, శేఖర్, హనుమంతు బాలకృష్ణ, హెచ్ చిన్నారావు, తారకేశ్వర రావు, కనకారావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆటలు తప్పక ఆడాలి

**మందస, మే 26(వార్త):** విద్యార్థులు ఆటలు తప్పక ఆడాలని మందస శాఖా గ్రంథాలయం గ్రంథాలయాధికారిణి జె.విజయలక్ష్మి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు రౌండ్, బాల్ గేమ్స్ ఆటలను ఆడించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు. చదువుతో పాటు ఆటలు కూడా ఆడాలన్నారు. దీంతో శారీరకంగా, మానసికంగా ఎంతో ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్ కూడా ఉంటుం దన్నారు. ప్రతీ ఒక్కరూ గ్రంథాలయం సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయం గ్రంథాలయాధికారిణి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.

## భక్తి, శ్రద్ధలతో అన్నపూర్ణ ఆలయ వార్షికోత్సవం



**మందస, మే 26(వార్త):** మందస గ్రామదేవత అన్నపూర్ణమ్మ ఆలయ15వ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. గ్రామదేవతకు ఆలయ అర్చకుడు గోవిందు దుదిష్టి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో భవాని సన్నిధానం ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమం చేశారు. దేవరవీధి, మార్కెట్ రోడ్, మెయిన్ రోడ్, శాసనంవీధి మీదుగా మేళతాళాలతో ఊరేగింపుగా భక్తులు వెళ్లారు. మహిళలు ముర్రాటలు పట్టుకుని గ్రామ దేవత ఆలయాన్ని చేరుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. గ్రామదేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమాలు ఆలయం అభివృద్ధి కమిటీ, భవాని సన్నిధానం ఆధ్వర్యంలో జరిగాయి. గ్రామదేవతకు ముర్రాటలతో చల్లదనం చేశారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన మందస గ్రామదేవత శ్రీఅన్నపూర్ణమ్మ వార్షికోత్సవం ప్రతీ ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తుంటారు.

## సనాతన స్వధర్మంలోకి గిరిజనులు



**మందస, మే 26(వార్త):** మందస మండలంలోని గోపిటూరు గ్రామానికి చెందిన పలువురు గిరిజనులు సుమారు నాలుగేళ్ల క్రితం క్రైస్తవంలోకి వెళ్లారు. ఇటీవల గిరిజన సంస్కృతిక రక్షక దళ్ అధ్యక్షుడు సవర నందు, వ్యవస్థాపక అధ్యక్షుడు సవర వెంకటరావు, మాధవరావులు ఆధ్వర్యంలో గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, విలువలు గుర్తు చేశారు. హిందువులుగా తిరిగి సనాతన స్వధర్మంలోకి రావాలని కోరారు. దీంతో క్రైస్తవంలోకి మారిన సవర రాజు, నీలవేణి, సవర కావ్య, మాలమ్మ, అప్పయ్య, నితిన్ తదితరులు గ్రామం సమీపంలోని గ్రామదేవత రాజా(భిమ్మో) వద్ద వారంతా ప్రత్యేక పూజలు చేశారు. గిరిజన సంస్కృతి సంప్రదాయబద్ధంగా అర్చనలు నిర్వహించి, మళ్లీ సనాతన స్వధర్మంలోకి మారిపోయారు. కార్యక్రమంలో గ్రామదేవత గిరిజన పూజారి బుయా, సునీల్, సహాయక అర్చకుడు సవర రాందాసు, అప్పారావు, చిన్నారావు, కృష్ణ, కామేశ్వరరావు, గ్రామపెద్దలు రామచంద్ర, వెంకటేశ్ పాల్గొన్నారు.

## మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

ఇచ్ఛాపురం, మే 26(వార్త): కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం నాయకులు తరలి వెళ్లారు. రత్తకన్న 20 వ వార్డు ఇన్‌ఛార్జ్ సుభాష్ రౌలో, రాష్ట్ర బిసి రెడ్డిక సాధికారిక సమితి చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, 23 వ వార్డు నుండి సంతోష్ రథో లొద్దపుట్టి నుండి పరపటి పరశురాము రెడ్డి, పేదిని దుర్యోధన తదితరులు వెళ్లారు.



జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## కాకాణి అరెస్ట్ ప్రభుత్వ దౌర్జన్యానికి పరాకాష్ట : కృష్ణదాస్



**శ్రీకాకుళం, మే 26(వార్త):** వైఎస్సార్సీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్టు చేయడాన్ని జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా ఖండించారు. "ప్రజలకు వాగ్దానాలు ఇచ్చిన చంద్రబాబు అవి అమలు చేయలేక ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెగపడ్డారు. రెడ్ బుక్, రాజ్యాంగం పేరుతో వైఎస్సార్సీపీని లక్ష్యంగా చేసుకుని అరెస్టుల పర్వం ప్రారంభించారు. మా పార్టీకి చెందిన వందల మంది నాయకులు, కార్యకర్తలను అవాస్తవ కేసులతో జైలుకు పంపిస్తున్నారు. ఇంత దారుణమైన పాలనను రాష్ట్రం ఎన్నడూ చూడలేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు సర్కారు ఒకటే లక్ష్యంతో పనిచేస్తోందని, అది ప్రతిపక్షంపై కక్ష సాధింపులు చేయడం అని ధర్మాన విమర్శించారు.



## సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ

**సంతబొమ్మాళి, మే 26(వార్త):** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి సబ్సిడీ పైన పశువుల దానను ప్రజా ప్రతినిధులు, అధికారులు సోమవారం లబ్ధిదారులకు అందించారు. సంతబొమ్మాళి పశు వైద్య కేంద్రం వద్ద టెక్కలి పశు వైద్య సహాయ సంచాలకులు జయరాజ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు కూచెట్టి కాంతారావు, పప్పు కృష్ణారావు చేతుల మీదుగా పాడి పశువుల యజమానులకు అందించారు. రూ. 1110 విలువ చేసే 50 కిలోల ఈ దాణా బస్తా లబ్ధిదారులు కుప్రభుత్వం 50శాతం సబ్సిడీపై రూ.555కు అందించింది. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ గౌతమ్, సిబ్బంది ఇంజమూరు వీరాస్వామి, నక్క సత్యనారాయణ, బోర వెంకటరమణ, మన్యాన రమణ, మీసాల వెంకటరమణ, మెండ భూమిక, దుబ్బ తిరుపతిరావు, పాడి పశువుల యజమానులు, రైతులు పాల్గొన్నారు.

## నవ వరుడు కృష్ణారావు ఔదార్యం



**మందస, మే 26(వార్త):** వివాహమంటే విందులు, వినోదాలు కాదు.. ఔదార్యం కూడా ఉండాలంటూ ఓ నవ వరుడు ఉదారత చూపి, ఆదర్శంగా నిలిచారు. తన వివాహం సందర్భంగా గ్రామంలోని ఆలయానికి రూ.10,116లు అందజేశారు. స్వర్గీయ తెలుకుల గురుమూర్తి కుమారుడు కృష్ణారావు ఆలయ అభివృద్ధికి ఈ నగదును తన తల్లి లక్ష్మి చేతుల మీదుగా సర్పంచ్ గుసిరి వెంకటరావుకు అందజేశారు. నూతన వధూవరులైన తెలుకుల కృష్ణారావు, తేజేశ్వరి (నందిని) దంపతులకు ఆలయ అభివృద్ధి నాయకులు గుసిరి వెంకటరావు, బొందల వెంకట రమణ, ఎలుమల ప్రసాదరావు, ఎలుమల రాజారావు, పిట్ట భీమారావు, తెలుకుల చక్రపాణి, అర్చకుడు వినోద్ కుమార్ పాణిగ్రాహి శ్రీముక్తేశ్వరుని ఆశీస్సులు ఉంటాయన్నారు.

## పోస్టాఫీసుల్లో ఖాతాలకు ఆధార్ అనుసంధానం



**శ్రీకాకుళం, మే 26(వార్త):** భారత ప్రభుత్వం – తపాళా శాఖ పోస్టాఫీసుల్లో ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంకు సేవింగ్స్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేసేందుకు ఈ నెల 31 నుండి జూన్ 4వ తేదీ వరకు పోస్టాఫీసుల్లో, గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాల్లో పోస్టాఫీసు సేవింగ్ ఖాతాలను తెరవడం, ఇప్పటికే ఉన్న ఖాతాలకు ఆధార్ లింక్ చేయడం, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మ్యాపింగ్ చేయడం జరుగును. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను అర్హులైన లబ్ధిదారులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ చేసేందుకు వీలుగా ఈ ఖాతాలు ఉపయోగపడతాయి. జిల్లాలో ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న ఖాతాలను పోస్టాఫీసుల ద్వారా పునరుద్ధరణ చేయడం జరుగుతుంది. ఈ ఆధార్ సీడింగ్ జరిగిన ఖాతాలో జమ అయిన పథకాల నగదును ఏ పోస్టాఫీసులో అయినా తీసుకునే సదుపాయం కలదు. సాధారణ రోజులలో సైతం పోస్టాఫీసులో సేవింగ్స్ ఖాతాలు 10 ఏళ్ళు నిండిన వారు తెరుచుకొవచ్చును. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగావి. హరిబాబు శ్రీకాకుళం డివిజన్, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ వారు తెలిపారు.

## కాలుష్య కారక పరిశ్రమను తరలించండి

**సరుబుజ్జిలి, మే 26(వార్త):** అమృత లింగానగరం అలికాం బత్తిలి రోడ్డులో మధ్యలో నివసిస్తుందా శ్రీ శివ సాయి బ్రేక్ ఇండస్ట్రీ ఉండడం వల్ల కాలుష్యం ఎక్కువగా ఉంది పలు రకాల ఫాదర్లు నిల్వ ఉంచేందుకు వలన గాలి కి ఇంటి పైకి ఆహారం మీద కి ఎగురుతూ ఉంది రోడ్డుమీద జనాలు చాలా ఇబ్బంది పడుతున్నారు అలాగే చుట్టుపక్కల ఉన్న జనాలు కూడా గాలి వేస్తే కంటిమీదకి వస్తుంది వెళ్లి ఇబ్బందిగా ఉంది ఆ ఫదర్లు చాలా ప్రమాదకరమైనవి అక్కడ ఉండాలంతా చాలా భయంకరంగా ఉంది ఆ మిషన్ సౌండ్ కి పిల్లలు చదువు లు కూడా ఇబ్బందిగా ఉందని, దయచేసి ఆ ఇండస్ట్రీ మార్చమని జనాలు కోరుతున్నారు.



# అర్జీదారులు సంతృప్తి పొందేలా ఫిర్యాదులు పరిష్కరించాలి

**- ఎస్పీ మహేశ్వర రెడ్డి**

**-62 వినతుల స్వీకరణ**



**శ్రీకాకుళం, మే 26(వార్త):** అర్జీదారులు సంతృప్తి పొందేలా ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మహేశ్వర రెడ్డి గారు 62 మంది ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ గారు స్వయంగా వృద్ధులు వికలాంగుల అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి గారు అధికారులు ఆదేశించారు. ఫిర్యాదులు వివరాలు మొత్తం 62 స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, మోసపూరితమైన, ఆస్తి తగాదాల, సివిల్ ఇతరత్రా అంశాలపై స్వీకరించారు.

# 'మాలి' కులానికి డీఎస్సీలో అవకాశం

**-సమస్యను వెలుగులోకి తెచ్చిన జాతీయ వార్త**

**-కృతజ్ఞతలు తెలిపిన జయరాంమాలి**

**మందస, మే 26(వార్త):** శ్రీకాకుళం జిల్లాలోని మాలి కులస్తుల సమస్యకు తాత్కాలికంగా తెర పడింది. దీంతో మాలిబెర్ పేరిట డీఎస్సీలో మాలి కులస్తులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కలిగింది. వీరి సమస్యను జాతీయ వార్త వెలుగులోకి తీసుకువచ్చింది. దీంతో జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో మాలి కుటుంబాలు చాలా తక్కువ ఉన్నాయి. వీరంతా పేద కుటుంబాలే. కొంతమంది గుడుల్లో అర్చకత్వం చేసుకుంటుండగా.. మరొకొందరు కూలీ పనులు చేసుకుంటున్నారు. ఇంకొందరు అర్చకుల పేరుతో బిక్షాటన చేసుకుంటున్నారు. ఈ కులానికి పెద్ద సమస్య వచ్చింది. వీరంతా మైనార్టీలుగా గుర్తింపు ఉంది. వీరికి గతంలో బీసీ డి 18 సీరియల్ నంబరుతో కుల ధ్రువీకరణ పత్రాలు అందేవి. మాలిబెర్ గా కేస్ట్ సర్టిఫికెట్లును అధికారులు అందించేవారు. హటాత్తుగా ఆన్లైన్లో వీరి కులానికి సంబంధించిన వివరాలు కనిపించడంలేదని, దీంతో కుల ధ్రువీకరణ పత్రాల జారీ నిలిచిపోయిందని మాలి కుల పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల డీఎస్సీని ప్రకటించడంతో కొద్దో, గొప్పో చదువుకున్న మాలి కులానికి చెందిన డీఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నాలు చేయడం ప్రారంభించారు. ఈ సైట్లో కూడా తమ కులం చూపించకపోవడంతో తమకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓసీలో దరఖాస్తు చేసుకుందామంటే అది కూడా సాధ్యపడడంలేదని వారు పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ డీఎస్సీకి తాము దరఖాస్తు చేసుకోలేక అవకాశం కోల్పోతామని వారు కన్నీటి పర్యవంతమయ్యారు. వాటాత్తుగా తమ కులానికి సంబంధించిన వివరాలు నెట్లో ఎలా మాయం అయ్యాయి.. కారణాలు ఏమిటో తెలియక అధికారుల చుట్టూ తిరిగారు. దీంతో స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం మాలి కుల అభ్యర్థులకు డీఎస్సీలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. వార్త చేసిన మేలుకు మాలిబెర్ కులస్తులు ధన్యవాదాలు తెలిపారు.

**రుణపడి ఉంటాం: జయరాంమాలి,**

**మాలి సంక్షేమ సంఘం నాయకుడు.**



ఎప్పటి నుంచో రెవెన్యూ శాఖ మాలి కులానికి మాలి బేర్ పేరుతో కేస్ట్ సర్టిఫికెట్లును అందిస్తున్నారు. ఇటీవల తమ కులం వివరాలు ఆన్లైన్తో పాటు ప్రభుత్వ వెబ్సైట్లలో కనిపించడంలేదు. చాలా ఇబ్బందులకు గురయ్యాం. ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించింది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలంటే కులం అవసరం. కానీ, మా కులం వివరాలు వెబ్సైట్లో కనిపించలేదు. దీంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాం. సమస్యను తెలుసుకున్న జాతీయవార్త ప్రతినిధి కె.ఆనంద్ మా సమస్యను వివరంగా ప్రచురించారు. దీంతో డీఎస్సీకి ఏర్పడిన ఆటంకాలు తొలగిపోయాయి. ప్రస్తుతం అర్హులైన మాలికుల అభ్యర్థులు డీఎస్సీకి దరఖాస్తు చేసుకుంటున్నారు. మా కులం తరుపున జాతీయ వార్తకు సర్వదా రుణపడి ఉంటాం.

# గిరిజనులపై నిర్లక్ష్యం వీడండి




**కొత్తూరు, మే 26 (వార్త):** పొన్నుటూరు పంచాయతీ బంజారుగూడ, బంకిగూడ, మెత్తుగూడ గ్రామాల్లో గిరిజనులకు రెవెన్యూ యంత్రాంగం కులధ్రువీకరణ పత్రాలు వెంటనే ఇవ్వాలని ఆ గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు కొత్తూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసీ గిరిజన సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు మండలం పొన్నూరు గుంటూరు పంచాయతీ పరిధిలోని గిరిజనులకు రెవెన్యూ అధికారులు గత 3 ఏళ్ళుగా కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు, పిల్లలు చదువుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గత 25 ఏళ్ళక్రితం ఒరిస్సా రాష్ట్రం నుండి జీవనోపాధి కోసం వచ్చి పోడు వ్యవసాయం,కూలి పనులు చేసుకుని బ్రతుకు తున్న అమాయక ఆదివాసీ గిరిజనులకు అన్ని హక్కులు ఉన్న విఆర్ఓ గిరిజనులు పట్ల తప్పుడు ప్రచారం చేసి పై అధికారులను తప్పు దోవ పట్టించారని అన్నారు.నేటికి 23 ఏళ్ళుగా స్థిర నివాసం ఉంటున్న గిరిజనులకు రెవెన్యూ అధికారులు తక్షణమే కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని గిరిజన గ్రామాల్లో త్రాగునీరు,స్కూలు,అంగన్వాడీ కేంద్రం,పోడుపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ బాలకృష్ణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి తహసీల్దార్ మాట్లాడుతూ 10 రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు యస్.జయరాజు, మొఖలింగం, కలోడియా, పౌలు, శిలా, అమిరేష్, నోబి, జస్మత్ పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

**పలాస, మే 26 (వార్త):** పలాస సబ్- స్టేషన్‌లో మరమ్మతులతో బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయబడునని పలాస డివిజన్ , విద్యుత్ శాఖ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి యజ్ఞేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వరకు, ఫిష్ మార్కెట్, పోలీస్ స్టేషన్ ఏరియా, బ్రాహ్మణ వీధి, పల్లి వీధి, డెంకి వీది, గాంధీనగర్ మొగిలిపాడు వరకు, బత్తుల, కాపువీది, ఉల్లాసపేట, ఉదయపురం, ఎమ్మార్వో ఆఫీస్, ఆర్డీవో ఆఫీస్, జి జె కాలేజ్ రోడ్డు, శాసనం,శివాజీనేజర్, సుధీకొండ, ఐటిఐ ఏరియా, రోటరీ నగర్ లో పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వెల్లడించారు. వినియోగదారులంతా విద్యుత్ శాఖకు సహకరించాలని ప్రటనలో కోరారు.

# యోగాంధ్రలో డ్వామా సిబ్బంది





**శ్రీకాకుళం, మే 26(వార్త):** వచ్చే నెల 21న విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి హాజరుకానున్నారు. దీనికి సమాయత్తంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రోజూ గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శ్రీకాకుళంలో గల 80 అడుగుల రహదారిలో సోమవారం యోగా కార్యక్రమం నిర్వహించారు. డ్వామా అధికారులు, సిబ్బంది, వేతనదారులు, నగర వాసులు సుమారు 500 మంది వరకు పాల్గొని యోగాసనాలు చేశారు. యోగా టీచర్లు పాండ్రంకి మురళి కృష్ణ, తంగి స్వాతి, వి. సందీప్ యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ మాట్లాడుతూ యోగాసనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఆయుష్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ఒక షెడ్యూల్‌ను విడుదల చేశారని, ఆ ప్రకారం యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న డచ్ భవనం వద్ద యోగాంధ్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. మంగళవారం నిర్వహించబోయే యోగా కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెప్మా పీడీ సుధాకర్, ఫీల్డ్ స్టాఫ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### డచ్ బిల్డింగ్‌లో యోగా ఉత్సాహం

యోగాంధ్ర-2025 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా అధికారులు మరింత ఉత్సాహంతో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం డచ్ బిల్డింగ్ వద్ద వెయ్యిమందితో భారీ యోగా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు.

### చారిత్రక ప్రదేశాల్లో యోగా శిబిరాలు

జిల్లాలో నాలుగు చారిత్రక ప్రదేశాల్లో యోగా శిబిరాలు జరుగనున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఇందులో తొలి శిబిరంగా రేపు డచ్ బిల్డింగ్‌లో నిర్వహించనున్నారు. మున్సిపల్, ఆరోగ్య, పంచాయతీరాజ్ తదితర శాఖల సిబ్బందితోపాటు, పెద్ద ఎత్తున ప్రజలను చేర్చాలని కలెక్టర్ సూచించారు. శిబిరాన్ని పది భాగాలుగా విభజించి, ప్రతి బ్లాక్ ఎదురుగా ఒక యోగా నిపుణుడు ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొత్తం 38 నుంచి 45 మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లను ఏర్పాటు చేయనున్నారు. డయాసుపై నైపుణ్యం గల యోగా సాధకుని ఆధ్వర్యంలో ప్రత్యేక డెమో ఏర్పాటు చేయాలని సూచించారు. డచ్ బిల్డింగ్‌కి చారిత్రక ప్రాధాన్యతను తెలియజేసే బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాల న్నారు. తాగునీరు, అల్పాహారం, శానిటేషన్ వంటి సదుపాయాలు మున్సిపాలిటీ సమకూర్చాలని సూచించారు.

### టెలీ కాన్ఫరెన్స్‌తో సమీక్ష

ఈ ఏర్పాట్లపై సోమవారం మధ్యాహ్నం జిల్లా ముఖ్య అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి యోగా పట్ల ప్రజల్లో చైతన్యం కలిగేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పుండ్కర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర-2025 పేరిట రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందుకు అనుగుణంగా శ్రీకాకుళం జిల్లాలో నాలుగు ప్రముఖ పర్యాటక ప్రదేశాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఈ నెల 27 నుంచి జూన్ 10 వరకు ఈ యోగా శిబిరాలు ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకూ నిర్వహించనున్నారు.

### తేదీల వారీగా శిబిరాలు

ఈ నెల 27న డచ్ బిల్డింగ్‌లో, జూన్ 3న అరసవల్లి సూర్యదేవాలయంలో, జూన్ 7న సాలిహుండం బౌద్ధ స్థూపాల వద్ద, జూన్ 10న కలింగపట్నం బీచ్‌లో యోగా శిబిరాలు నిర్వహించనున్నారు. ప్రతి కేంద్రానికి వెయ్యిమందిని హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కొన్ని శాఖల జిల్లా అధికారులు సమీకరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

### సమన్వయంతో విజయవంతం చేయాలి

రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్‌ను మొత్తం కార్యక్రమానికి సమన్వయాధికారిగా నియమించారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసు శాఖను, తాగునీరు, గ్రీన్ కార్పెట్, శానిటేషన్ వంటి ఏర్పాట్లకు మున్సిపల్, పంచాయతీ, ఆరోగ్యశాఖలను కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు. పర్యాటక ప్రదేశాల చరిత్ర, ఫ్లెక్సీలు, బానర్ల ఏర్పాటు, యోగా పోటీల నిర్వహణ వంటి అంశాల్లో ఆయా శాఖల సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. జిల్లాలో అన్ని స్థాయిల్లో అధికారులు సమర్థవంతంగా పనిచేసి యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని కలెక్టర్ పుండ్కర్ పిలుపునిచ్చారు.



**సంతబొమ్మాళి, మే 26(వార్త):** నౌపడ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయంలో యోగాంధ్ర 2025లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రవీణ్ అవగాహన కల్పిస్తూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ప్రతి ఒక్కరికి కలుగుతుందని దీనిపై అవగాహన పరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉమాపతి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

**పలాస,మే 26(వార్త):** యోగా అంటే కలయిక, కూడిక, ఏకమగుట. వీటిని సాధించటమే యోగమని పలువురు వక్తలు పేర్కొన్నారు.

ఆదివారం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ బ్రహ్మవిద్యను ఆదరించి, ఆచరించి, ఆరోగ్యం పొందితే నేను చేసిన కృషి సఫలమవుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, మెప్మా సిబ్బంది, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## అధ్వానంగా ఉపాధి కార్యాలయం

**-గోడలపై గుట్కా ఉమ్ములు -ఎక్కడ చూసినా చెత్త, రొచ్చు వాసన**



**సంతబొమ్మాళి, మే 26(వార్త):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజారోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని పదేపదే పిలుపునిచ్చే అధికారులే తమ కార్యాలయాలను అస్తవ్యస్తంగా మారుస్తున్నారు. అందుకు ఉదాహరణగా సంతబొమ్మాళి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కార్యాలయంలో పరిశుభ్రత జాడే లేదు. తిత్లి తుఫానుకు విరిగిన తలుపులు, గోడలపై గుట్కా కిల్లి ఉమ్ములు, రొచ్చు కంపుతో ఉపాధి హామీ కార్యాలయం దర్శనమిస్తుంది. ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహించే సిబ్బంది కార్యాలయ రికార్డులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతామని ప్రమాణం చేసే అధికారులే తమ ప్రభుత్వ కార్యాలయాలను ఇలాగా అధ్వానంగా మార్చడంతో వాళ్ల పనితీరుకు అద్దం పడుతోంది . ఇప్పటికైనా సంతబొమ్మాలి ఉపాధి కార్యాలయం శు భ్రంగా ఉంచుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నౌపడ సచివాలయంలో
# నిత్యం విద్యుత్ వృధా

**- విధులు ముగిశాక లైట్లు ఆర్పకుండా వెళ్లిపోతున్న సిబ్బంది**

**సంతబొమ్మాళి, మే 26(వార్త):** నౌపడ సచివాలయం బిల్డింగ్ లో నిత్యం విద్యుత్ వృధా చేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగు చూసింది. విద్యుత్ ను పొదుపుగా వాడితే డబ్బును ఆదా చేయడమే కాకుండా విద్యుత్ నిల్వ లను పెంచవచ్చని అవగాహన కల్పించాల్సిన సచివాలయం సిబ్బంది, అధికారులు తమ గదుల్లో విరామ సమయం తర్వాత, కార్యాలయం ముగిసిన తర్వాత విద్యుత్ లైట్లు, ఫ్యాన్, కంప్యూటర్ లు ఆర్పకుండా వృధా చేయడం గమనార్హం. విద్యుత్ వృధా కాకుండా ప్రతి గది పరిశీలించాల్సిన సిబ్బంది బాధ్యతగా వ్యవహరించకపోవడంపై పలు విమర్శలకు తోవిస్తోంది. ఒకపక్క ప్రభుత్వం ప్రజలకు విద్యుత్ ను పొదుపు చేయాలని ప్రచారం చేస్తున్నప్పటికీ నౌపడ సచివాలయం గదులలో ఇలా విద్యుత్ వృధా అవుతున్న పట్టించుకోకపోవడంతో సచివాలయాల నిర్వహణ అద్వనంగా మారిందని, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. విచ్చలవిడిగా విద్యుత్ వినియోగించడం వల్ల భవిష్యత్తు అవసరాలకు కొరత ఏర్పడుతుందని, అవసరం లేకపోయినా వాడి వృధా చేయటం సిబ్బంది నిర్లక్ష్యమేనని, ఇప్పటికైనా వినియోగం లేనప్పుడు సచివాలయం ముగిసిన తర్వాత విద్యుత్ వృధా చేయకుండా పొదుపు చేయాలని పలువురు కోరుతున్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546